
..నేటి నిపుణలో..
- రాజ్యాంగ ప్రవేశిక ఎన్నిసార్లు సవరించారు?
- రైనాలజీ అనేది దేనికి సంబంధించినది?
- రాజ్యాంగానికి ప్రవేశిక కీ నోట్ అన్నది ఎవరు?
- నాలుక గురించి అధ్యయనాన్ని ఏమంటారు?
- ఆస్టిగ్మాటిజం దేని కారణంగా వస్తుంది?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




శనివారం SATURDAY 4.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+10+4+16/12 Pages: 12 +4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 150 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

శనివారం, సూర్యోదయం: 6-15, సూర్యాస్తమయం: 5-43. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 12-59 వరకు. నక్షత్రం: పునర్వసు ఉదయం 7-56 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: సాయంత్రం 4-48 నుంచి సాయంత్రం 6-35 వరకు. రాహుకాలం: ఉదయం 9-08 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-16 నుంచి ఉదయం 7-02 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-24 నుంచి తెల్లవారుజామున 5-10 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

### మచ్చు డ్యామ్: 44 ఏండ్లు గడిచినా ముచ్చటలేదు

1979లో భారీ వర్షాలతో గుజరాత్‌లోని మోర్బీ జిల్లా అతలాకుతలమైంది. మచ్చు నదికి వరద పోటెత్తింది. దీంతో మచ్చు డ్యామ్ తెగిపోయింది. ప్రాజెక్టు కిందనున్న ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాయి. మొత్తంగా 25 వేల మంది మరణించారు. దేశంలోనే అత్యంత భయానక దుర్ఘటన అంటూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సంస్థ కూడా అభివర్ణించింది. దుర్ఘటన జరిగి 44 ఏండ్లు గడిచింది. అయితే ఈ దుర్ఘటనపై సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ)గానీ, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) గానీ ఇప్పటివరకూ ఎలాంటి సమగ్ర నివేదికను సమర్పించలేదు.

### ముల్లపెరియార్: మూడేండ్లైనా మాటలేదు

కేరళలోని ముల్లపెరియార్ డ్యాం భద్రతపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, డ్యాంను సందర్శించి పూర్తి నివేదిక ఇవ్వాలని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) సభ్యులను సుప్రీంకోర్టు 2010లో ఆదేశించింది. కమిటీ సభ్యులకు రెండేండ్ల తర్వాతగానీ తెలివి రాలేదు. 2012లో వారు నివేదిక ఇచ్చారు. 2018లో మరోసారి కేరళలో వరద బీభత్సం సృష్టించింది. మళ్లీ డ్యాం భద్రతపై ఆందోళన వ్యక్తమయ్యింది. వెంటనే నివేదిక ఇవ్వాలని అత్యున్నత ధర్మాసనం ఆదేశించింది. సావధానంగా 14 సమావేశాలను నిర్వహించిన సీడబ్ల్యూసీ సభ్యులు మూడేండ్ల తర్వాత అంటే 2021లో రిపోర్ట్ ఇచ్చారు.

### ధార్ డ్యాం: ఏడాదైనా మౌనరాగమే

మధ్యప్రదేశ్‌లోని కారమ్ నది మీద నిర్మిస్తున్న ధార్ డ్యామ్ గోడల్లో 2022లో పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని అక్కడి గ్రామస్థులు గుర్తించేవరకూ డ్యాం సేఫ్టీ అథారిటీ సభ్యులు స్పందించలేదు. రెండ్రోజుల్లోనే పగుళ్లు ఏర్పడి కొంత భాగం కూలిపోయింది. దీంతో గంటలవ్యవధిలో 18 గ్రామాల ప్రజలను ప్రభుత్వం సురక్షిత ప్రాంతానికి తరలించాల్సి వచ్చింది. పగుళ్లకు కారణాలేంటో ఇప్పటి వరకూ పూర్తి నివేదిక బయటకురాలేదు.

### చుంగ్‌తంగ్: నెలైనా గప్‌చుప్

గత నెలలోనే సిక్కింలో కురిసిన భారీ వర్షాలకు చుంగ్‌తంగ్ హైడల్ ప్రాజెక్ట్ కొట్టుకుపోయింది. మొత్తంగా 175 మంది మృత్యువాతపడ్డారు. కోట్ల ఆస్తినష్టం సంభవించింది. ప్రమాదానికి గల కారణాలపై ప్రభుత్వం గానీ, కేంద్రం గానీ ఇప్పటికీ నివేదికను విడుదల చేయలేదు. కేంద్రం చెప్తున్న డ్యాం సేఫ్టీ యాక్ట్ ఫిబ్రవరిలోనే అమల్లోకి వచ్చింది.

**1979 నుంచి 2023 దాకా గత 44 ఏండ్లుగా, పలు రాష్ట్రాల్లో ప్రాజెక్టులు, డ్యామ్‌లపై కేంద్రసర్కారు, కేంద్ర జల సంఘం పనితీరు ఇలా ఉంది.**

**మరి తెలంగాణ విషయంలో...?**

### కాళేశ్వరం: 5 రోజుల్లోనే నివేదిక

కాళేశ్వరంలో ఒక పిల్లరు కుంగినట్టు అక్టోబర్ 21న రాష్ట్ర ప్రభుత్వమే ప్రకటించింది. తెలంగాణకు ఒక పథకం కావాలని గానీ, కాళేశ్వరానికి జాతీయహోదా ఇవ్వాలని గానీ ఏనాడూ కేంద్రానికి అక్షరం ముక్కరాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిల్లర్ కుంగుబాటుపై మాత్రం వెంటనే 22వ తేదీనే ఎన్డీఎస్‌ఏకి లేఖ రాశారు. 23న కేంద్ర బృందం హైదరాబాద్ వచ్చింది. 24న ఆగమేఘాలమీద హెలికాప్టర్‌లో వెళ్లి మేడిగడ్డను కేవలం సందర్శించిందంతే. క్షేత్రస్థాయిలో ఎటువంటి పరీక్షలూ జరపలేదు. 25న హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహించింది. వారం గడవక ముందే నవంబర్ 3న ఏకంగా నివేదిక విడుదల చేసింది.

# కుట్ర కోరల్లో మన కాళేశ్వరం



## తెలంగాణ జలనిధిపై నీచ రాజకీయం

### మోదీ సర్కారు దుర్మార్గం.. వంతపాడుతున్న కాంగ్రెస్

- సమగ్ర అధ్యయనం లేకుండానే ఎన్డీఎస్‌ఏ నివేదిక
- తెలంగాణ ఇచ్చిన వివరాలు చూడకుండానే హడావిడి
- 2 గంటల విజిట్, 4 గంటల మీటింగ్‌తోనే జడ్జిమెంట్
- పునాదులు చూసిందిలేదు.. నదిలోకి దిగిందీ లేదు
- నివేదిక మొత్తం అస్పష్టత.. తత్తరబిత్తర, గందరగోళం
- ఇతర రాష్ట్రాల్లో ప్రమాదాలపై ఎన్డీఎస్‌ఏ మొద్దు నిద్ర
- కాళేశ్వరంపై మాత్రం గంటల్లోనే ఉరుకులు పరుగులు
- ఈ హడావిడి వెనుక ఉన్న మర్మమేంది? ఉన్నదెవరు?
- కేంద్ర జలసంఘంతో చర్చల తర్వాతే డిజైన్ల ఖరారు
- డీపీఆర్ తయారుచేసింది కేంద్ర సంస్థ వ్యాప్కోస్
- ఆమోదించింది కేంద్ర జలవనరుల సాంకేతిక మండలి
- అప్పుడు ఏ అభ్యంతరమూ వెలిబుచ్చని అధికారులు
- అనేకసార్లు ప్రాజెక్టును పొగిడిన జలసంఘం చైర్మన్
- ఇప్పుడు ఎన్నికల కోసం రాజకీయ నివేదికలు
- తెలంగాణ బ్రాండ్‌ను దెబ్బతీసే ప్రయత్నం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాస్తారు.. ఆగమేఘాల మీద నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం వచ్చి రెండు రోజుల్లో దాదాపు ఆరు గంటల పరిశీలనతో తుది నివేదిక ఇస్తుంది. పైగా రాష్ట్రం నుంచి పూర్తి డాక్యుమెంట్లు రాలేదంటూనే... హడావిడిగా నివేదిక తయారు చేస్తుంది. తెలంగాణ నీటిపారుదల శాఖ డాక్యుమెంట్లను పంపిన రోజునే నివేదిక

› 2వ పేజీలో

### దింపుడు కల్లం ఆశల్లో బీజేపీ

- కాళేశ్వరాన్ని ముంచి బీజేపీ గ్రాఫ్ లేపేందుకు కేంద్రం కుతంత్రం
- 7న రాష్ట్రానికి ప్రధాన మంత్రి
- 4 రోజుల ముందు నివేదిక విడుదల
- బీఆర్ఎస్‌పై మోదీ విమర్శల కోసం పక్కాగా గ్రౌండ్ ప్రిపరేషన్
- ప్రభుత్వానికి చేరక ముందే ఉదయమే బీజేపీ నేతలకు లీక్

## సాంకేతికంగా తెలంగాణ ఇవ్వాల్సిన అవసరం లేకున్నా!

- తెలంగాణ ఏర్పాటుపై రేవంత్ మాట ఇది
- సోనియాను పొగిడే తాపత్రయంలో రాష్ట్రం పుట్టుకను తప్పుబట్టిన పీసీసీ చీఫ్
- లెక్కల్లోకి వెళితే ఏపీదే ఆధిపత్యమని వ్యాఖ్య
- సమైక్యవాది చేరిన గంటకే మారిన గొంతు



**అమరావతి జేఏసీ నేత కాంగ్రెస్‌లోకి**

బాబు చెప్పినందుకే చేరిన కొలికపూడి శ్రీనివాసరావు › 4

హైదరాబాద్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ): ఇది తెలంగాణ చరిత్రలో చీకటి రోజు. తెలంగాణ పుట్టుకనే ప్రశ్నిస్తున్న, ఎగతాళి చేస్తున్న విపక్షనేతల్లో ఇప్పుడు మరో నేత చేరారు. ఆయనే వీర సమైక్యవాది, చంద్రబాబు చేలా, ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి.. తెలంగాణ రాష్ట్ర పుట్టుకను

› 4వ పేజీలో



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## తెలంగాణ ద్రోహులు ఒక్కటవుతున్నారు

- కేసీఆర్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు, పవన్, షర్మిల ముఠా
- పవన్ బీజేపీకి, షర్మిల కాంగ్రెస్‌కు ఓటేయాలని అంటున్నరు
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలవద్దనే వైదొలగిన చంద్రబాబు
- మన తెలంగాణ గెలవాలంటే మన కేసీఆర్‌కు ఓటేయాలి › 5
- స్ట్రాంగ్‌లీడర్ కేసీఆర్ ఉండగా.. రాంగ్ లీడర్లు మనకెందుకు?
- రేవంత్‌రెడ్డి క్రిమినల్, బెయిల్‌మీద ఉన్న ఖైదీ: మంత్రి హరీశ్

## కరెంట్ ఇవ్వలేం!

### రైతులకు 7 గంటల విద్యుత్తు కష్టం

**కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి అంగీకారం**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్టుగా 7 గంటల కరెంట్‌ను అమలు చేయలేకపోతున్నాం. రాష్ట్రంలో సరిగ్గా వర్షాలు పడలేదు. డ్యాముల్లో నీరు లేదు. దీని కారణంగా విద్యుత్తు ఉత్పత్తి కావడం లేదు. అందువల్ల 7 గంటల విద్యుత్తు ఇవ్వలేకపోతున్నాం. రాబోయే రోజుల్లో పక్క రాష్ట్రాల నుంచి కరెంట్ కొని రైతులకు ఇస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే చాలా వరకు కరువును ప్రకటించాం. › II

**కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లో విద్యుత్తు సంక్షోభం** › II

### రుణమాఫీపై కాంగ్రెస్ మోసం

- అందుకే ఆ పార్టీని వదిలివేశా
- మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసింది
- 26 లక్షల నకిలీ రుణమాఫీ పత్రాలను రైతులకు ఇచ్చింది › II
- వీటి వల్ల రూపాయి లాభం కలగలేదు
- అప్పట్లో నేను కాంగ్రెస్‌లో ఉండటంతో నన్నూ ఈ పాపంలో భాగస్వామిగా మార్చింది: జ్యోతిరాదిత్య సింధియా

### కర్ణాటక సీఎం రేసులో ఖర్గే కుమారుడు

- కాంగ్రెస్ అధిష్ఠానం కోరితే ముఖ్యమంత్రి పదవి చేపడతా
- ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్య
- సీఎం బరిలో రోజుకో నేత
- పండుకున్న ప్రభుత్వ పాలన కుర్చీల కొట్లాటలో నేతలు

› II

### కాంగ్రెస్‌లో ఎవరైనా సీఎం కావొచ్చు

- ఒక్క ఎమ్మెల్యే మద్దతు లేకున్నా పదవిని చేపట్టవచ్చు › 4
- అట్లా కిరణ్‌కుమార్‌రెడ్డి కాలేదా
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్య

